# హార్లిక్సు

రచన: కొండేపూడి సూర్యకామరాజు

లక్షరూపాయిలు గల మనీపర్సు, ఒక హార్లిక్సు సీసా—ఈ రెండింటిలో నీకు యేది కావాలి అని యెవరైనా అడిగితే అప్పుడు 'హార్లిక్సు' ఆలోచించకుండా చెప్పేవా డతడు. ఎందు చేత ?—రూపాయిలు అతడి ప్రియపుత్రుని ప్రాణాలు కాపాడలేవని అతడికి తెలుసు. ఏ ఆహారము యిచ్చినా సరే రోగికి యిమడటం లేదు. కాఫీయిస్తే మూడుసార్లు వమనం చేసుకున్నాడు. డాక్టరు 'హార్లిక్సు' తప్ప యింకొకటి యివ్వ వద్దన్నాడు.

బజార్లన్నీ కాళ్ళు అరిగిపోయేటట్టు తిరిగాడు; బ్లాక్ మార్కెట్ ద్వారాకూడా గాలించాడు. ఎక్కడకు వెళ్లినా 'లేదు' అన్న శబ్దమే !

అప్పటికీ అతని ఆశ చావలేదు. కుమారునియందుండే ప్రేమవల్ల మైళ్ళు గజాలుగాను, గంటలు నిమిషాలుగాను తిరిగాడు అతను.

"తప్పదు. ఎట్లాఅయినా ఒక హార్లిక్సు సీసా సంపాదించాలి." ఆపట్టుదలతో లేనిలబడ్డాడు... ఎంపోరియం యెదుట.




## 'కప్పు కాఫీ'

ఈవారం ప్రచురించడానికి అవకాశం లేకపోయింది. వచ్చేవారంనుంచి మామూలే.

మిలిటరీ లారీలు వాయువేగంతో పోతున్నాయి. తారురోడ్డు కాళ్ళకి కాపడం పెడుతోంది. ఏది ఎట్లావున్నప్పటికీ అతడికి కావలసినది హార్లిక్సు.

అంత వేగంతో వస్తూన్న కారూ సుఖంగా ఒక్క కుదుపుకుదిపి ఠకీమని ఆగిపోయింది...... ఎంపోరియం యెదుట.

దానమంటే యేమిటో యెరగని చెయ్యొకటి సంజ్ఞ చేసింది కార్లోంచి-మరునిముషంలో ఆ చేతులో ఒక హార్లిక్సు సీసా సిద్ధం—పోనీ ఆ సీసా అడిగితే ?

ఆ కారక్కడవుంటేగా అడగటానికి. అప్పుడే కనుచూపు దాటిపోయింది-పోతూపోతూ త్రోవలో ఒక కుక్కని ఖూనీచేసింది.

అవును కానీ, యిందాకాతను అడిగినప్పుడు లేదని చెప్పిన పెద్దమనిషి ఆ కార్లో వున్నవాని కెట్లాయిచ్చాడు హార్లిక్సు ?

మళ్లీ వెళ్లి అడిగాడు అర్జంటుగా ఒక్క సీసా కావాలని. మళ్లీ లేదని మొరిగింది ఆ బొంగురు గొంతు. ఆ దుకాణదారుడుకి న్యాయమన్నది ఏ కోశానైనా వుందీ ?

సోమరాజు అండు కో, భీమరాజు అండు కో, నాగరాజు అండు కో—అన్నీ తిరిగాడు మళ్ళీ. ఏం లాభం ?

అయితే ఆ ఆకుపచ్చ గౌనులోవుండి ఆ దారిని పోతూఉన్న ఆమె ఎట్లా సంపాదించింది హార్లిక్సు?

ఆఖరుకి వుంగరమమ్మిన పాతిక రూపాయిల తోటీ ఎంపోరియమ్ వాడిదగ్గరే సాధించాడు ఒక హార్లిక్సు సీసా. కాని ఏం లాభం ?

అతడుయింటికి వెళ్లేటప్పటికి హార్లిక్సు అవసరమే లేక పోయింది.